ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – మహిళ ప్రత్యేక కారాగారం, కడప – రావూరి మంగమ్మW/o శ్రీనివాసరెడ్డి, ఖైదీ నెంబర్.213 - పెరోలు(15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.853 **తేది: 07.08.2023**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.668, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:14.06.2023.
2. రావూరి మంగమ్మW/o శ్రీనివాసరెడ్డి, ఖైదీ నెంబర్.213, మహిళ ప్రత్యేక కారాగారం, కడప, ధరఖాస్తును, శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్, యం.ఎల్.ఎ, కనిగిరి నియోజకవర్గం, వారిద్వార, తేదీ: 22.07.2023.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981 లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, మహిళ ప్రత్యేక కారాగారం, కడప జైలులో వుంచిన రావూరి మంగమ్మW/o శ్రీనివాసరెడ్డి, ఖైదీ నెంబర్.213, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.668, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:14.06.2023** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **07.08.2023 నుండి 21.08.2023** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్యులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆమె మీద ఎలాంటి ప్రాతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆమె కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆమెను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, ఒంగోలు, ప్రకాశం జిల్లా వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

హరీష్ కుమార్ గుప్త

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

పర్యవేక్షణాధికారి, మహిళ ప్రత్యేక కారాగారం, కడప.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

జిల్లా ప్రొబేషను అధికారి, అదనపు బాలల సంక్షేమం, సంస్కరణలు, సర్వీసులు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్,సి.ఎన్.ఆర్.పారడైస్,ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్, తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : రావూరి మంగమ్మW/o శ్రీనివాసరెడ్డి, ఖైదీ నెంబర్.213

ఉస్తుమ్మారిపల్లి- గ్రామం, చీరాలదిన్నె - మండలం, ప్రకాశం జిల్లా.

హోం మినిస్టర్ పేషి /ఎస్ యఫ్.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

M. Padmaja
విభాగాధికారి